# ఉపాధ్యాయులకు విజయసూత్రాలు

డా॥ బి.వి. పట్టాభిరామ్ Ph.D.,

ఎమెస్కో

# విషయక్రమం


| | | |
|---|---|---|
| 1. | ఏ దారీ లేకపోతే? | 9 |
| 2. | ఇంగ్లీషు చదువులు | 14 |
| 3. | మానసిక ఒత్తిడి | 18 |
| 4. | పాఠం చెప్పడం ఒక కళ – నైపుణ్యం | 21 |
| 5. | సమర్థత పెంచుకోవాలి | 25 |
| 6. | ఏకాగ్రత ఎలా అలవర్చుకోవాలి? | 29 |
| 7. | ఐ.క్యూ తో సి.క్యూ కూడా అవసరమే | 33 |
| 8. | సబ్జెక్టు + స్టూడెంట్ + స్కిల్స్ = సక్సెస్ | 37 |
| 9. | ఎప్పటి పనులు అప్పుడే... ఎక్కడి వస్తువులు అక్కడే! | 41 |
| 10. | ఎస్.క్యూ వర్సెస్ వి.క్యూ | 45 |
| 11. | రోల్ ప్లే – ప్రేరణ | 48 |
| 12. | మీ గోల్ సెట్టింగు నిర్ణయించుకున్నారా? | 52 |
| 13. | మనుగడకు సామాజిక నైపుణ్యాలే కీలకం | 56 |
| 14. | మెదడు మహిమ | 65 |
| 15. | టీచర్లకు సహనం సగం బలం | 69 |
| 16. | అందరికి చదువు అబ్బుతుంది | 73 |
| 17. | చదువు చెప్పడం వేరు, నేర్పడం వేరు | 77 |
| 18. | టీచర్లు నిరంతర అభ్యాసకులు | 81 |
| 19. | ఉపాధ్యాయులే పైలట్లు | 85 |
| 20. | విద్యార్థుల్లో ఒత్తిడి ఆత్మహత్యలు | 91 |
| 21. | తమసోమా జ్యోతిర్గమయా!! | 97 |
| 22. | విలువైన విలువలు | 101 |
| 23. | స్వయంప్రేరణ | 107 |

# ఏ దారీ లేకపోతే?

ఒక మహాశాస్త్రజ్ఞుడు పిల్లిని పెంచేవాడట. దానికోసం వడ్రంగిని పిలిచి చక్కని బోను తయారుచేయించాడు. ఆ పిల్లి బయటకు రావటానికి, పోవటానికి అది పట్టేంత రంధ్రం కూడా చేయించాడు. ఆయన తన ప్రయోగశాలలో పని అయిన తరువాత ఆ బోను దగ్గరకు వచ్చి కూర్చునేవాడు. ఆ పిల్లి వచ్చి ఆయనతో ఆడుకునేది. తరువాత దానికో మగపిల్లిని కూడా జతచేశాడు. కొన్నాళ్ళకు వాటికి మూడు పిల్లలు పుట్టాయి. శాస్త్రజ్ఞుడు వెంటనే వడ్రంగిని పిలిపించి, ఆ పిల్లి పిల్లల కోసం బోనుకున్న పెద్ద రంధ్రం పక్కన చిన్న రంధ్రం చేయించాడు. వడ్రంగి కూడా బాగా చేశాడు.

ఇంతవరకు బాగానే ఉంది. ఇది చదువుతున్నవారు కూడా తరువాత ఏమయింది? అని అనుకుంటూండవచ్చు.

కానీ చదువు చెప్పే టీచర్లు అలా అనుకోరు. ఎందుకంటే వారు ఆలోచిస్తారు.

పెద్ద పిల్లికి పెట్టిన రంధ్రంలోంచి చిన్న పిల్లులు కూడా రాగలవు. అయితే ఆ ఆలోచన సైంటిస్టుకు రాలేదు. చేసిన వడ్రంగికి రాలేదు. ఎందుకంటే వారు తమ వృత్తులపై నిమగ్నమై ఉంటారు. అనుకున్న పని, లేదా చెప్పిన పనిని చేసెయ్యడమే. టీచర్లు అలా కాదు.

## ఐడియాలు కలిగించే రోడ్ బ్లాకింగ్ పద్ధతి

రోడ్ బ్లాకింగ్ – అంటే రహదారి మూసివేయటం అని మీకు తెలుసు. మనం ఒక దారిలో వెళ్తూండగా దారి మూసివేసినపుడు, మరోదారి కోసం వెతుకుతాము. అదే పరిస్థితిలో ఒక చిన్నపిల్లవాడు ఉంటే భయపడవచ్చు. ఏడవొచ్చు. ఇటువంటి పరిస్థితి కలగకుండా ఉండాలంటే టీచర్లు వారిని ముందుగా రోడ్‌బ్లాకింగ్ టెస్ట్ ద్వారా పరిష్కారాలను వారి నుండే రాబట్టవచ్చు.